ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 26-07-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు నుండి రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటిస్తారు.

2. అంతరిక్షం మాదిరిగా అణుఇంధన రంగంలో కూడా ప్రైవేట్ రంగానికి త్వరలో ప్రవేశం కల్పిస్తామని ప్రభుత్వం తెలియచేసింది.

3. ఈరోజు కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశం అమరవీరులకు నివాళి అర్పిస్తోంది.

4. దేశంలో ఈరోజు అనేక ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

**PM MALDIVES-VP:**

ప్రధానమంత్రి నరేంద్రమోది, మాల్దీవ్స్ ఉపాధ్యక్షుడు హుస్సేన్ మహ్మద్ లతీఫ్ తో ఈరోజు విదేశీ వ్యవహారాల మంత్రి Dr. ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిల్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ , రెండు దేశాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. మాల్దీవ్స్ లో ఇతర ప్రముఖులతో కూడా ప్రధానమంత్రి సమావేశాలు జరుపుతున్నారు. ఈరోజు మాల్దీవ్స్ 60వ స్వాతంత్ర్య దినోత్సవంలో నరేంద్రమోదీ గౌరవ అతిధిగా పాల్గొంటున్నారు.

NSD

**DAY TN-PM VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు నుండి రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటిస్తారు. UK, మాల్దీవులలో రెండు దేశాల పర్యటనను ముగించుకున్న ఆయన నేరుగా టుటికోరిన్‌కు చేరుకుంటారు. ఈ రాత్రి టుటికోరిన్‌లో ప్రధానమంత్రి నాలుగు వేల ఎనిమిది వందల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం , శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అనసంధానాన్ని, రవాణ సౌకర్యాన్ని గణనీయంగా పెంచుతాయి. స్వచ్ఛ ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయి. తమిళనాడు అంతటా పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. వీటిలో టుటికోరిన్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనం , సేథియాతోప్పు-చోళపురం నాలుగు లేన్ల నిర్మాణం , తూత్తుకుడి పోర్ట్ రోడ్డు ఆరు వరుసల నిర్మాణం, 90 కి.మీ. మధురై-బోడినాయక్కనూర్ రైలు మార్గాన్ని విద్యుద్దీకరించడం , 21 కి.మీ. నాగర్‌కోయిల్ టౌన్-కన్నియకుమారి సెక్షన్‌ను డబ్లింగ్ నిర్మాణం , మొదలైన పనులు ఉన్నాయి.

NSD

**REV. JAISHANKAR MALDIVES:**

మాల్దీవుల స్వాతంత్ర వజ్రోత్సవం సందర్భంగా ఆదేశం ప్రజలకు విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కూడా వజ్రోత్సవం జరుపుకుంటున్నాయని హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం, స్థిరత్వం కోసం ఈ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు భారత్ కట్టుబడి ఉన్న విషయాన్ని తాము పునరుద్దరిస్తున్నామని చెప్పారు.

NSD

## FUR. REV PREZ-KARGIL DIWAS:

1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణ త్యాగం చేసిన సైనిక అమర వీరులకు నివాళులర్పించేందుకు ఈరోజు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నారు. ఆనాడు పాకిస్తాన్‌పై మన దేశం సాధించిన విజయానికి గుర్తుగా ఈరోజు 26వ వార్షికోత్సవాన్ని

జరుపుకుంటున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో , భారత సాయుధ దళాలు జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో పాకిస్తాన్ సైనికులు , ఉగ్రవాదులు చొరబడిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు నివాళి అర్పిస్తూ మన దేశ సాయుధ దళాల అసాధారణమైన సాహసం ధైర్యం క్రితం ఈరోజు తలుచుకోవాలని చెప్పారు. వారి అత్యున్నత త్యాగం అంకితభావం దేశ పౌరులకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ అసామాన్యమైన ధైర్యం సాహసంతో భరతమాత బిడ్డలైన ఈ సైనికులు దేశ గౌరవాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అంకితం చేశారని, మాతృభూమి కోసం రక్తం చిందించిన ఈ సుపుత్రులను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఈ సందర్భంగా సాయుధ దళాల ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు. దుర్భేద్యమైన ప్రాంతాల్లో వారు పోరాటం చేశారని, కార్గిల్ యుద్ధంలో చేసిన అత్యున్నత త్యాగం వారి అచెంచలమైన అంకిత భావానికి ఒక స్మరణీయమైన సందర్భమని ఆయన అన్నారు. దేశ ప్రజలు ఎన్నటికీ వారికి రుణపడి ఉంటారని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

కార్గిల్ విజయ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధ స్మారక చిహ్నం వద్ద సైనిక దళాల ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది నివాళి అర్పించారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై పోరాటంలో ప్రాణాలు ఇచ్చిన అమరవీరులను ఆయన భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. కార్గిల్ యుద్ధ వీరుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన వారి ధైర్యం సహనం తమ బిడ్డలను దేశం కోసం త్యాగం చేసిన గొప్పదనం దేశానికి స్ఫూర్తిని స్థాయిని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు తాను నివాళి అర్పిస్తున్నానని ఆయన చెప్పారు. కేంద్ర మంత్రులు మన్సుఖ్ మాండవీయ, సంజయ్ సేఠ్ కూడా అమరవీరులకు నివాళులర్పించారు.

NSD

**P.K. MISHRA-ATOMIC ENERGY SECTOR:**

అంతరిక్ష రంగం మాదిరిగా అణు ఇంధన రంగంలో కూడా ప్రైవేట్ రంగానికి త్వరలో ప్రవేశం కల్పించనున్నట్లు ప్రధానమంత్రికి ముఖ్య కార్యదర్శి పీకే మిశ్రా తెలియజేశారు. ముంబైలో బాబా అణు పరిశోధన కేంద్రం శిక్షణ సంస్థలో 68వ బ్యాచ్ సైంటిఫిక్ ఆఫీసర్లను ఉద్దేశించి మిశ్రా నిన్న ప్రసంగించారు. సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం తక్కువ ఖర్చుతో ఆర్థిక వనరులు లభించడం ప్రైవేట్ రంగంలో ఉన్న సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా అణు విద్యుత్ ప్రాజెక్టుల్లో చార్జీలు తగ్గిస్తామని వెసులుబాటు పెంచుతామని ఆయన చెప్పారు. అణు ఇంధనాన్ని మన దేశంలో అతి ఎక్కువగా ఉపయోగించే ప్రాధాన్య ఇంధనంగా మార్చేందుకు ఖర్చులు తగ్గించే వ్యూహాల పైన పరిశోధకులు కొత్త మార్గాలను అన్వేషించాలని మిశ్రా అన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి ప్రవేశం కల్పించడం విజయవంతమైందని చెబుతూ త్వరలో పరిశుభ్రమైన ఇంధనం జాతీయ భద్రత కోసం అణు ఇంధనంలో కూడా ప్రైవేట్ రంగానికి కొన్ని అవకాశాలు కల్పించే విషయం యోచిస్తున్నామని చెప్పారు. అణు ఇంధనం సామాజికంగా కూడా అనేక ప్రభావాలు కలిగి ఉందని క్యాన్సర్ చికిత్సలోనూ వ్యర్థ పదార్థాలు జలాల శుద్ధికి వ్యవసాయ నిల్వలకు కూడా అను ఇంధనాన్ని రేడియేషన్ పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని మిశ్రా చెప్పారు. 2024-25 కేంద్ర బడ్జెట్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రంగంలో 50 బహుళ ఉత్పత్తుల ఆహార ఇర్రేడియేషన్ యూనిట్లను ప్రభుత్వం 50 యూనిట్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు.

NSD

## AMARNATH YATRA:

వార్షిక అమర్నాథ్ యాత్రలో ఈ తెల్లవారుజామున 2 వేల 300 మంది యాత్రికులు జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి గట్టి భద్రత మచ్చ కాశ్మీర్లోని అమర్నాథ్ గుహాలయానికి బయలుదేరి వెళ్లారు. 92 వాహనాల్లో 1,890 మంది పురుషులు, 377 మంది మహిళలు, ఆరుగురు పిల్లలు, 46 మంది సాధువులు, ఐదుగురు సాత్వికులు

బయలుదేరినట్లు అధికారులు తెలియజేశారు. అమర్నాథ్ గుహాలయ యాత్రకు గాను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రక్షాబంధన్ రోజు వరకు ఈ యాత్ర కొనసాగుతుంది.

NSD

**IMD-WEATHER:**

దేశంలో అనేక ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ ఎలెర్ట్ జారీ చేసింది. రేపటి వరకు ఛత్తీస్గఢ్ మధ్య మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గోవాలో భారీ వర్షాలు కురుస్తాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కోస్టల్ కర్ణాటక , రాజస్థాన్, జార్కండ్, కేరళ, మాహే, మరత్వాడ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిస్సా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి.

NSD

**MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**DAY CAMBODIA-THAILAND CLASHES:**

థాయిలాండ్, కాంబోడియా సరిహద్దుల మధ్య పోరాటం ఈవేళ మూడవ రోజున కొనసాగుతోంది. ఇంతవరకు 33 మంది మరణించారు. కాంబోడియాలో ఎనిమిది మంది పౌరులతో సహా 13 మంది, థాయిలాండ్ లో 14 మంది పౌరులతో సహా 20 మంది మరణించారు. 1 లక్ష 30 వేల

మంది థాయిలాండ్ సరిహద్దు నుంచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయారు. కాంబోడియా యునైటెడ్ నేషన్స్ భద్రతా సమితిలో కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. సరిహద్దు వివాదానికి సంబంధించి రెండు దేశాల మధ్య ఈ పోరాటం జరుగుతోంది.

NSD

**GAURAV::HC DP-II 26.07.2025**

**JAISHANKAR MALDIVES**

External Affairs Minister Dr. S. Jaishankar has congratulated the Government and the people of Maldives on the diamond jubilee celebrations of their Independence. In a social media post he said, it is an honour to join Prime Minister Narendra Modi for the Independence Day celebrations in Malé today. He noted that, India and Maldives celebrate 60 years of diplomatic relations as well, reiterating our commitment to further strengthen our partnership for peace, prosperity and stability in the Indian Ocean Region.

><>**Jeevan Bhawasar, Maldives, MAIL, 1113 HRS**

**GAURAV::HC DP-I 26.07.2025**

**DAY TN-PM VISIT**

Prime Minister Narendra Modi will arrive in Tuticorin this evening for a two day visit to Tamilnadu. He will inaugurate the new terminal building of Tuticorin airport around 7.45 in the evening. He will lay foundation stones and inaugurate various projects worth 4600 Crores rupees. He will attend the Aadi Thiruvathirai festival of Chola emperor Rajendra Chola I at Gangaikonda Cholapuram temple in Ariyalur District.

**(S/B)**

Industrial forums in Thoothukudi have welcomed the much awaited inauguration of the new airport terminal building, highlighting the development as a significant boost for the region's industrial sector and cargo handling capabilities. Pon venkatesh Secretary of the Indian Chamber of Commerce said that it will be a boost the export activities from Tuticorin.

**(S/B)**

Dharmaraj, President, Tudisia said that the infrastructure development will increase trade activities from Tuticorin.

**(S/B)**

**<><>Joy/Chennai/ MAIL/ 1025 HRS**
**SWATI MP-I 26.07.2025**

**FUR. REV PREZ-KARGIL DIWAS**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi paid rich tributes to the brave soldiers who sacrificed their lives for the country on Kargil Vijay Diwas today. In her message, the President said, the day symbolizes the extraordinary valour, courage and steadfast determination of country’s soldiers. She added that their dedication and supreme sacrifice for the nation will forever inspire citizens. Prime Minister Modi said, the occasion serves as a reminder of the unparalleled courage and valour of those brave sons who dedicated their lives to protecting the nation’s pride. He added that their passion to sacrifice everything for the motherland will continue to inspire every generation. On the occasion, Defence Minister Rajnath Singh recalled the extraordinary courage, grit, and determination displayed by the country’s bravehearts in defending the nation’s honour in the toughest of terrains. He said, their supreme sacrifice during the Kargil War is a timeless reminder of the unwavering resolve of the Armed Forces. Mr. Singh added that India shall remain forever indebted to their service.

**<><>PALLAVI/0840 HRS**

**SWATI::ANJALI MP-I 26.07.2025**

**P.K. MISHRA-ATOMIC ENERGY SECTOR**

Principal Secretary to the Prime Minister P K Mishra has said that the Government is planning to open up the atomic energy sector like the space sector. Mr Mishra was addressing the 68th batch of scientific officers at the Bhabha Atomic Research Centre Training School in Mumbai yesterday. He said, timely completion, access to low-cost finance, and leveraging private sector capabilities are key to lowering tariffs and improving feasibility of nuclear projects. Mr. Mishra encouraged researchers to innovate in cost reduction strategies to make nuclear energy India's preferred power source.

Citing the successful opening of the space sector, Mr. Mishra said similar initiatives are envisaged for atomic energy, which is essential for

clean energy and national security. He highlighted the societal impact of nuclear energy and cited the use of radioisotopes for cancer care, and radiation technologies for wastewater treatment and agriculture storage. Mr. Mishra noted that the government had sanctioned 50 multi-product food irradiation units for the MSME sector under the 2024-25 Union Budget. He also highlighted the key announcements from the Budget 2024-25 such as Research and Development support for Bharat Small Modular Reactors and advanced nuclear technologies and a targeted expansion to 100 GW of nuclear capacity by 2047, with proposed amendments to relevant legislations enabling private sector participation.
<><><>**PRATHANA/MUMBAI/MAIL/0730**

**SWATI::ANJALI MP-I 26.07.2025**

**AMARNATH YATRA**

The fresh batch of over 2300 pilgrims left the Bhagwati Nagar base camp in Jammu early this morning amid tight security to offer prayers at the holy cave shrine of Amarnath in Kashmir. The group departed in a convoy of 92 vehicles. The batch comprises 1,890 men, 377 women, six children, 46 sadhus, and five sadhvis. Of them, 741 pilgrims left for the Baltal base camp at 3:25 AM, while 1,583 headed towards the Pahalgam base camp at 3:45 AM, from where they will continue their onward journey to the holy shrine.
<><><>**JAGMOHAN SHARMA/JAMMU/MAIL/0701**

**SWATI MP-I 26.07.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert for extremely heavy rainfall over Chhattisgarh, Madhya Maharashtra, Madhya Pradesh, Vidarbha, Konkan, and Goa till tomorrow. The IMD has also forecast heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh, Assam, Meghalaya, Coastal Karnataka, East Rajasthan, Jharkhand, Kerala, Mahe, Marathwada, Nagaland, Manipur, Mizoram and Tripura, Odisha, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, and Karaikal today. Parts of Rajasthan, Uttar Pradesh, Uttarakhand, Jammu and Kashmir, Haryana, and Himachal Pradesh are also expected to experience moderate to heavy rainfall accompanied by thunderstorms and lightning till the 29th of this month. Meanwhile, Delhi woke up to a light drizzle today,

bringing respite from the hot and humid weather in the national capital. <><><>**PALLAVI/0654 HRS**

**SWATI MP-II 26-07-2025**

**CAMBODIA-THAILAND CLASHES**

Cambodia has called for an immediate ceasefire with Thailand, after two days of cross-border fighting between the two South East Asian neighbours. Cambodia's ambassador to the UN, Chhea Keo, said his country asked for a truce unconditionally, adding that Phnom Penh also wanted a peaceful solution of the dispute. Thailand has not yet responded to the proposal. It earlier declared martial law in eight districts bordering Cambodia. At least 16 people have been killed and tens of thousands displaced in both countries, who accuse each other of firing the first shots on Thursday.

Thailand's acting Prime Minister Phumtham Wechayachai yesterday warned that the clashes could move towards war. He said the fighting now included heavy weapons and had spread to 12 locations along the border. Thailand also accused Cambodia of firing into civilian areas and evacuated all villages deemed to be within the radius of its rockets.

Cambodia, for its part, accused Thailand of using cluster munitions. Cluster munitions are banned in much of the world because of their indiscriminate effect on civilian populations. Thailand has not responded to the allegations.

**BIMAL/NET/0527 HRS**